క్లుప్తంగా

డిగ్రీలో దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్: ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీవసంత తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన ఇంగ్లిష్, తెలుగు మీడియం విద్యార్థులకు మరొకసారి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు 7799559557-8121891263 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆంజనేయస్వామికి పల్లకీ సేవ



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయస్వామి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుంచి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగరాల-1 సెంటరులో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి పెద్దమందడి ఎంపీపీ తూడి మేగారెడ్డి రూ. 2లక్షల విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. శనివారం ఆయన ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. పార్టీలకు అతీతంగా కలసికట్టుగా ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్, నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, ఆనంద్, విష్ణు, నరేష్‌శెట్టి, నరసింహ, దొడ్డి కృష్ణయ్య, గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

కొత్తకోట: పట్టణ సమీపంలోని ఎస్సీ గురుకుల బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 28న ఉదయం 9గంటలకు కళాశాల దగ్గరికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

స్వీపర్ల వేతనాలు పెంచాలి



పెబ్బేరు రూరల్: పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని పెద్దమందడి ఎంపీపీ తూడి మేగారెడ్డి డిమాండ్ చేశారు. స్వీపర్లు చేపట్టిన సమ్మె శనివారం 62వ రోజుకు చేరింది. వారి సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. స్వీపర్లు 62 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం వారితో చర్చించి వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, ఖాజాపాషా, రషీద్, ఖయ్యాం, బాలస్వామి, కురుమన్న, గీత, నాగమ్మ పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు సంఘటితం కావాలి



గద్వాల అర్బన్: కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, హక్కుల పరిరక్షణకు కార్మికవర్గం సంఘటితం కావాల్సిన ఆవసరం ఉందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో ట్రేడ్ యూనియన్ ముఖ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు చేసి కార్మికవర్గంపై దాడులకు పూనుకుందన్నారు. దేశంలోని ఖనిజ సంపద, గనులు, అడవులు, గ్యాస్, పెట్రోలియం, ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ పెట్టుబడిదారులకు కారుచౌకగా కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణ తరగతుల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి వివి నర్సింహ ఉన్నారు.



పాన్‌గల్‌లో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



ఈర్లదిన్నెలో మొక్కలను నాటుతున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

మనుగడకు మొక్కలే ఆధారం

అమరచింత: మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా వాటి నుంచి వచ్చే ప్రాణవాయువుతో మానవుని మనుగడ ముందుకెళ్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. కోటి వృక్షార్చనలో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనకనున్న ప్రభుత్వ స్థలంలో ఆమె మొక్కలు నాటారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా, బాలగోవింద్, కృష్ణయ్య, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

మదనాపురం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటి ద్వారానే మానవుని మనుగడ ఉంటుందని సర్పంచ్ రామ్ నారాయణశెట్టి అన్నారు. గోవిందహళ్లిలో బొమ్మిరెడ్డి వసంత వ్యవసాయ క్షేత్రాల్లో 200 ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ పుష్పలత, మార్కెట్ యార్డు డైరెక్టర్లు నాగరాజు, వెంకటేష్ యాదవ్, ఫీల్డ్ ఆఫీసర్ సతీష్, మహేష్, దేవేంద్రర్ పాల్గొన్నారు.

మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కలు నాటి జాతీయ జెండాలతో పాల్గొన్నామని ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరసింహులు తెలిపారు. మండలంలోని 14 గ్రామాల్లో వెయ్యి మొక్కల చొప్పున నాటినట్లు తెలిపారు. మొక్కలను నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లకు సూచించారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి..

పాన్‌గల్: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీఓ రఘురాములు అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ హైమావతితో కలిసి ఆయన మొక్కలు నాటారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీలు మొక్కలు



అరమచింతలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్

నాటారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ బాలరాజు, ఈసీ అంజన్‌రెడ్డి, టీఏ నరేస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

వీపనగండ్ల: గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు మొక్కల పెంపకాన్ని బాధ్యత భావించాలని ఎంపీడీఓ కతలప్ప అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శేకర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ తిరుపతి యాదవ్, ప్రజాప్రనిధులు కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్, మతీన్, ఎంపీడీఓ ఉసేనప్ప, ఏపీఓ నరేందర్ ఉన్నారు.

ఆత్మకూర్: మొక్కలను నాటి కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని పీజేపీ క్యాంపు, శ్రీరామ్‌నగర్ స్టేషన్ రోడ్డులో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవియాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, పోశన్న పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యులు సామ్యనాయక్, కృష్ణయ్య, మురళీధర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌లు మొక్కలు నాటారు.

మొక్కలే జీవనాధారం..

కొత్తకోట రూరల్: నేటి సమాజంలో మనిషి మనుగడకు మొక్కలు జీవనాధారమని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. అమడబాకుల శివారులోని ఊరచెరువు కట్టపై జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, సర్పంచ్ బుచ్చన్న, ఎంపీటీసీ శేషిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తకోట: వీవర్స్ కాలనీ సమీపంలోని భీమా కాలువకు ఇరువైపులా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది ఉన్నారు.



అమడబాకుల చెరువుకట్టపై..



ఆత్మకూర్‌లో..



ఖిల్లాఘనపురంలో..



వీపనగండ్లలో మొక్కలను నాటుతున్న ఎంపీడీఓ, సర్పంచ్



మదనాపురం మార్కెట్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గోపాల్‌పేటలో..

ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోండి



వీపనగండ్లలో బీఎల్‌ఓలకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ వరలక్ష్మి

వీపనగండ్ల: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు నూతన ఓటర్ నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. గ్రామాల్లో ఓటర్లు కూడా జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో చూసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కురుమూర్తి, అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, సువర్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు

ఖిల్లాఘనపురం: మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యులు సామ్యనాయక్ అన్నారు. మండలంలోని సల్కెలాపురం శివారులోని అప్పారెడ్డిపల్లిలో గంగమ్మ పూజలు చేశారు. కార్యక్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల రైతు సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రావులు హాజరై మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటిని చూస్తామో లేదో అనుకునే రైతాంగం నేడు ఆనందంతో ఉన్నారన్నారు. కాల్వ ద్వారా అప్పారెడ్డిపల్లి మర్రిచెరువు, బ్రాహ్మణకుంటతో పాటుగా సల్కెలాపురం మాదరి వానిచెరువు ఉప్పరివానిచెరువులు నిండుతాయన్నారు. త్వరలో కమాలోద్దీన్‌పూర్ బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి సాగునీటిని విడుదల చేస్తున్నట్లు



సాగునీరు విడుదలకు పూజలు చేస్తున్న సర్పంచు, నాయకులు

తెలపారు. కార్యక్రమంలో శంకర్‌గౌడు, కృష్ణయ్య, మోహన్‌జీ, విష్ణు, నాగయ్య, పరమేశ్వర్‌గౌడు, శేషయ్య, సురేందర్‌గౌడు, వెంకటయ్య, మల్లయ్య, చెన్నయ్య, సత్యం, నర్సింహ, నాగేశం, విష్ణు, సైదు, శేఖర్, శేషయ్య, లక్ష్మణ్, గోపాల్, శ్రీను పాల్గొన్నారు.

వ్యక్తులపై కేసు నమోదు

గోపాల్‌పేట: రెండు బైకులు తగులబెట్టిన నిందితులపై కేసు నమోదు చేసినట్లు రేవల్లి ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లికి చెందిన మల్ల య్య, ఈర్ల సత్యం ఇరువర్గాల వారు మూడురోజుల క్రితం దాడులు చేసుకుని గాయాలపాలయ్యారు. పోలీస్‌స్టేషన్‌లో అదే రోజు ఒకరిపై ఒక రు కేసులు నమోదు చేశారు. మల్లయ్యను మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఈర్ల సత్యం వర్గానికి చెందినవారు మల్లయ్య ఇంటిముందున్న బైక్‌ను, స్కూటీని తగులబెట్టారు. శనివారం మల్లయ్య కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈర్ల సత్యం వర్గంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడు మాతృమూర్తి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.పగిడాల శ్రీనివాసులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాలకృష్ణనాయుడు, తాళ్ల కృష్ణ, స్వాములు, రామునాయుడు, చంద్రశేఖర్‌గౌడు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఖిల్లాఘనపురం: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోను రాణించాలని ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యులు సామ్యనాయక్‌లు అన్నారు. మండల కేంద్రంలోని మినీస్టేడియంలో జిల్లా స్థాయి ఎస్ జీఎఫ్ పోటీలకు మండల జట్లను ఎంపిక చేశారు. మండలంలోని సోళీపురం, మానాజీపేట, మాడల్ స్కూల్, ఖిల్లాఘనపురం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మామిడిమాడ, అప్పారెడ్డిపల్లి, తెలుగు, ఇంగ్లీష్ మిడియం కేజీబీవీలు, ఎస్టీ ఆశ్రమ పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు ఈ సెలెక్షన్లలో పాల్గొన్నారు. వారిలో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలురు, బాలికల్లో మొత్తం 48 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, ఖిల్లాఘనపురం సర్పంచు వెంకటరమణ, ఎంఈఓ ఉషారాణి, పీఈటీలు మన్యం, చిట్టి, దేవేందర్, చందర్, నాగమణి, శారద, విజయలక్ష్మీ, సుదీర్ పలువురు ఉపాధ్యాయులు, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణానాయక్

కబడ్డీలో విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట: కబడ్డీ పోటీల్లో అండర్-14, 17 విభాగంలో ఎస్సీ గురుకుల బాలుర (వీపనగండ్ల) పాఠశాల విద్యార్థులు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు.



కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వీపనగండ్ల విద్యార్థులు

11వ రోజుకు రెండో ఏఎన్ఎంల దీక్ష

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ కార్యాలయం ఆవరణలో రెండో ఏఎన్ఎంల సమ్మె శనివారం 11వ రోజుకు చేరింది. పెద్దమందడి ఎంపీపీ తూడి మేగారెడ్డి దీక్షా శిబిరానికి వచ్చి వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ, అనసూయ, జ్యోతి, సరళ, సుమిత్ర, పార్వతి, రాధ, శ్రీదేవి, శారద, లావణ్య, లలిత, పాల్గొన్నారు.



వనపర్తి లో దీక్ష చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషిచేయాలి



ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ప్రమోద్‌కుమార్‌రెడ్డి

పెబ్బేరు రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంతి నిరంజన్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోదుకుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు శనివారం అచ్యుతాపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణ కార్యక్రమాల అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రావ్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, చిట్యాల రాము, గిరి, హేమంత్, యుగంధర్‌రెడ్డి, సుధాకర్, మోహన్‌యాదవ్, మంద రాము, జీవీ ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ

అమరచింత: పట్టణంలోని జగన్‌వాడలో నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ స్వామి ఆలయం నుంచి నాగ దేవత నూతన విగ్రహాన్ని జగన్‌వాడకు తీసుకొచ్చారు. విగ్రహదాత ఎంకంపల్లి శ్రీలత, శ్రీకాంత్ దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, నాగభూషణంగౌడ్ దంపతులు పూజలు నిర్వహించారు. వేద పండితులు నాగదేవత విగ్రహాన్ని యంత్ర సహాయంతో ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో దేవరకొండ లచ్చన్న, చింతన్న, అంబదాస్, సత్యనారాయణ, పాండు, శ్రీనివాస్, తాటికొండ రమేష్, వెంకటేష్ గౌడ్, వినోద్ గౌడ్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.



నాగదేవత విగ్రహ ప్రతిష్ఠలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ దంపతులు

తిరుమలయ్యగుట్టపై ఘనంగా ఉత్సవాలు

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని పెద్దగూడెం శివారులో తిరుమలయ్యగుట్టపై వేంకటేశ్వ స్వామి ఉత్సవాలు రెండో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కురుమూర్తి తిరుమలస్వామికి అలంకారం, అర్చనలు, అంకుర్పాణం, కల్యాణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కొత్తకోటకు చెందిన 20మంది యోగా టీం సభ్యులు కాలినడకన తిరుమలయగుట్టకు వెళ్లి దర్శించుకున్నారు. వనపర్తి రూరల్ ఎస్ఐ నాగన్న ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యోగా టీం సభ్యులు కోట్ల జగన్‌మోహన్‌రెడ్డి, యాదిరెడ్డి, అమృత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, సత్యంసాగర్, కృష్ణయ్య సాగర్, నాగిరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కమిటీ సభ్యులు

ఆలయానికి దారి కావాలి

ఖిల్లాఘనపురం: మండలంలోని మహ్మదుస్సేన్‌పల్లి శివారులో ఉన్న శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయానికి దారి ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు శనివారం తహసీల్దార్ పాండునాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు తిప్పని శ్రీనువాసులు, ఉపాధ్యక్షుడు కొరియల గోపాల్ ముదిరాజ్, కోశాధికారి పురుషోత్తం ముదిరాజ్, ఆనందర్ ముదిరాజ్, రాంచంద్రి, బాలయ్య, కష్ణయ్య, శ్రీను పాల్గొన్నారు.



పాన్‌గల్ డీటీకి వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

ఆశావర్కర్ల వేతనాలు పెంచాలి

పెబ్బేరు రూరల్: ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పుట్ట ఆంజనేయులు, ఆశా వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునిత, బాలకిష్టమ్మ, చిట్టెమ్మ, ఇంద్ర, శ్యామల, బాలమణి, సుజాత, భాగ్య, మంజుల పాల్గొన్నారు.

పాన్‌గల్: వేతనం పెంచాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునిత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము డిమాండ్ చేవారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ చక్రపాణికి అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సుజాత, రేణుక, రామేశ్వరమ్మ, మహేశ్వరి, గోవిందమ్మ, అరుణ, భాగ్య, సువర్ణ పాల్గొన్నారు.

ఆత్మకూర్: సీఐటీయూ సహాయ కార్యదర్శి శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం ఆశా కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ రాజుకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యమ్మ, నవనీత, ఈశ్వరమ్మ, ఆకాంక్ష, గోపాలమ్మ, సరస్వతి, శ్యామల, రేణుక, పుష్పలత, బాలమ్మ, శోభ, పుష్పబాయి ఉన్నారు.

న్యాయం చేయాలి

గోపాల్‌పేట: ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీ రంగాపురం మండల కేంద్రంలో ఆశావర్కర్ల ధర్నాకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మురళీగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లస్వామి, బహుజన రమేష్, డి శ్రీనివాస్, గుడిసె ధర్మ, చంద్రశేఖర్ ఉన్నారు.

కొత్తకోట రూరల్: ఆశా వర్కర్లకు వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, మంజు, పుష్ప, సంతోష, రాణి, షకీరా, గోవిందమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, స్వాతి, వరలక్ష్మి, కాంచన, బుచ్చమ్మ ఉన్నారు.

మదనాపురం: ప్రభుత్వం ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీసవేతాలు ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు అనసూయ, కార్యదర్శి నీలిమ, జి లేఖ, గంగ, భాగ్యలక్ష్మి, జ్యోతి, గౌరి, పద్మ, బుచ్చమ్మ, మాధవి, యశోద, సుజాత పాల్గొన్నారు.

అమరచింత: గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్ మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ గోపాల్‌కు అందించారు.